తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సోమవారం 23 - 02 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3




## అపూర్వం..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు
- ఘనంగా వివేకానంద విద్యామందిర్ ఎస్ఎస్సీ 2005-06 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని వివేకానంద విద్యా మందిర్ ఎస్ఎస్సీ 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం మోత్కూరులోని ఎన్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. సుమారు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాటి వివేకానంద పాఠశాల క్రమశిక్షణకు మారుపేరని గుర్తు చేశారు. అప్పటి ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులతో మంచి స్థాయిలో ఉన్నామని వారి అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమానికి ముందుగా దివంగతులైన నాగవెల్లి నాగభూషణం, జయశ్రీ, నాగవెల్లి రఘుమోహన్, అశోక్, జనార్దన్‌తో పాటు, పూర్వ విద్యార్థులు గంట దిలీప్ రెడ్డి, కొౌణతం నిశాంత్ రెడ్డిలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బిట్ల ఆనంద్, సురిగల రామచంద్రు, ఎస్.కె మొహిద్దిన్‌పాషా, బాసాని రాములు, పోలోజు వెంకటేష్, మాశెట్టి వెంకన్న, నాగవెల్లి మాధవ్, నాగవెల్లి భార్గవ్, నాగవెల్లి రాజలక్ష్మి, రాజిడి జ్యోతి, ఎండి.కుబ్రాభి తదితరులు పాల్గొన్నారు.

-ప్రజావారధి/మోత్కూరు

# పాలడుగులో..
# యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



- యాదవ సంఘం అధ్యక్షునిగా అంజయ్య
- నూతన కమిటీని ఎన్నుకున్న యాదవ సంఘం సభ్యులు
- యాదవ సంఘానికి 1.1/4 గుంటల స్థలం ఇస్తానని ప్రకటించిన అధ్యక్షుడు అంజయ్య

ప్రజావారధి/మోత్కూరు
మోత్కూరు మండలం పాలడుగు గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా జక్కుల అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గొర్ల నరేందర్, కొసన మత్స్యగిరి, కోశాధికారిగా జక్కుల శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా ముక్కాముల నర్సింహ, గుదె మధుసూదన్, సలహాదారులుగా ముక్కాముల మత్స్యగిరి, ముప్పిడి మల్లేశం, ముక్కాముల గంగమల్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అంజయ్య మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించి చర్చించినట్టు తెలిపారు. గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణం కోసం తన స్వంత స్థలం 1.1/4 గుంటల భూమిని విరాళంగా ఇస్తానని, సంఘం పేరు మీద రిజిస్ట్రేషన్ చేయిస్తానని ప్రకటించారు. స్వంత భవన నిర్మాణం కోసం సభ్యులంతా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. సంఘం అభివృద్ధితో హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భైరవునిబండలో వైభవంగా..
# సీతారామచంద్ర ఆలయ ప్రతిష్ట వేడుకలు

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలం భైరవునిబండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో యంత్ర, విగ్రహ, ధ్వజ స్తంభ, గోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం సీతారామచంద్రస్వామి శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు తీగల అహల్య -రఘుపతిరెడ్డి దంపతులు, కుమారులు శ్రీ రాంరెడ్డి, దశరథ రెడ్డి, గ్రామ సర్పంచ్ నరిగె యాదయ్య, మాజీ సర్పంచ్ దండ రేణుక-అశోక్ రెడ్డి, దండ యాదగిరిరెడ్డి,



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ



ప్రజావారధి/మోత్కూరు

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోత్కూర్ మున్సిపాలిటీని కైవసం చేసుకోవడంతో సోమవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్టు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న తెలిపారు. ఆది వారం వారు విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరవుతారని, మున్సి పల్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల కు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.



అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ విజయోత్సవ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తామని, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.